ప్రజాశక్తి

ఆదివారం 25 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







విద్యార్థులు గల్లంతైన సాగర్ కెనాల్

మూడు గ్రామాల్లో విషాదం

- సాగర్ కెనాల్‌లో ఈతకు వెళ్లి..
- ముగ్గురు విద్యార్థులు గల్లంతు
- ఒకరి మృతదేహం లభ్యం..



లోకేశ్వర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

సరదాగా సాగర్ కాలువలోకి ఈతకు వెళ్లిన ముగ్గురు ఇంటర్మీడియట్ విద్యార్థులు గల్లంతయ్యారు. దర్శి మండలంలోని కొతపల్లి, లక్ష్మీపురం, కొర్లమడుగుకు చెందిన విద్యార్థులు గల్లంతు కావడంతో ఆ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కొత్తపల్లికి చెందిన విద్యార్థి మృతదేహం దొరకగా.. మిగిలిన ఇద్దరి కోసం గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు.

కొత్తపల్లికి చెందిన వైసీపీ నాయకులు పోతిరెడ్డి డానియల్‌రెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు పోతిరెడ్డి లోకేశ్వర్‌రెడ్డి(19) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన వెంకట నారాయణరెడ్డి కుమారుడు కుందురు చందు కిరణ్‌కుమార్‌రెడ్డి(18) దర్శిలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొర్లమడుగు చెందిన ▶ 2లో

కేంద్రీయ విద్యాలయలో కలకలం

- గుర్తుతెలియని పౌడర్ మిశ్రమాన్ని పీల్చి 21 మంది విద్యార్థులకు అస్వస్థత
- తప్పిన ప్రాణాపాయం



చికిత్స పొందుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గుర్తుతెలియని పొడరు మిశ్ర మాన్ని పీల్చి.. 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో బాపట్ల సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో శని వారం కలకలం రేగింది. ఎవరికీ ప్రాణా పాయం లేకుండా చికిత్సతో కోలుకోవడంతో పెద్ద గండం తప్పినట్లయింది. బాధిత విద్యార్థులు చెప్పిన వివరాల మేరకు..

చీరాల ప్రాంతానికి చెందిన ఆరోతరగతి విద్యార్థిని టిష్యూ పేపరులో లెమన్, సాల్ట్, కాఫీపొడి మరికొన్ని మిశ్రమాలను కలిపి తరగతి గదిలోకి తెచ్చింది. భోజన విరామ సమయంలో సదరు మిశ్రమాన్ని పీల్చుమని తోటి విద్యార్థులకు చెప్పింది. దీన్ని వరుసగా పీల్చిన విద్యార్థులు ఊపిరి ఆడక, వాంతులు అయ్యి ఇబ్బందులు పడ్డారు. మరో విద్యార్థి సదరు మిశ్రమం ఉన్న టిష్యూ పేపరును గాలిలోకి విసిరేయడంతో తరగతి గది అంతా ఈ మిశ్రమం గాలిలో కలిసిపోయింది. ఆ వాసన పీల్చిన విద్యార్థులందరూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విద్యాలయ సిబ్బంది స్థానికంగా ఉన్న ఎయిర్‌ఫోర్సుకు చెందిన వైద్యశాలలో విద్యార్థులకు చికిత్స చేయించి.. అక్కడ నుంచి బాపట్ల ప్రాంతీయ వైద్యశాలలో చేర్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు చికిత్స అందించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు వైద్యశాలకు వచ్చిన విద్యార్థులను పరామర్శించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని ప్రకటించారు.

13 మిశ్రమాలను కలిపి తెచ్చినట్లు.. సదరు విద్యార్థిని తమకు చెప్పినట్లు తోటి విద్యార్థులు చెబుతున్నారు. సాధారణంగా దారితప్పిన యువకులు, బిచ్చగాళ్లు టైర్లకు పంచర్లు వేసేందుకు వినియోగించే సొల్యూషన్, దగ్గు మందు, అక్షరాలను చెరిపేందుకు ఉపయోగించే వైట్‌నర్‌లను చేతిగుడ్డలో వేసుకుని దాన్ని పీల్చి.. మత్తులో జోగుతారు. అలాంటి మిశ్రమాల ప్రయోగమే సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో జరిగినట్లు భావిస్తున్నారు. ఏవో ప్రమాదకరమైన మిశ్రమాలు కలిసిన కారణంగానే తరగతి గదిలో ఉన్న దాదాపు అందరు విద్యార్థులు ఊపిరాడని పరిస్థితి ఏర్పడిందని వైద్యులంటున్నారు. సైన్సు ల్యాబ్‌లో విద్యార్థులు చేసిన పొరపాటు వల్ల ఈ ఘటన జరిగినట్లు కూడా ఒక ప్రచారం జరిగింది. మొత్తం మీద విద్యార్థులు హానికరమైన మిశ్ర మాన్ని పీల్చినట్లు స్పష్టమవుతుంది. ఈ విషయమై లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. అసలు తరగతి గదిలో ఏమి జరిగిందో వాస్తవాలను నిగ్గుతేల్చాల్సి ఉంది. విద్యార్థుల ఆరోగ్య విషయంపై బాపట్ల లోక్‌సభ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆరా తీశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఘటన దురదృష్టకరం

కేంద్రీయ విద్యాలయంలో 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్పందించారు. జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జెసి బి.సుబ్బారావుకు ఫోన్ చేసి ప్రాంతీయ వైద్యశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులకు సత్వర వైద్యం అందించి.. ఇబ్బందులు లేకుండా చూడాలని సూపరింటెండెంట్ సిద్ధార్థను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసమే పల్లె నిద్ర

- జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే..
- నేరాలను నియంత్రించడానికి సమర్థవంతమైన విధానం
- చెడు నడత కలిగిన వ్యక్తుల, పాత నేరస్తుల కదలికలపై పటిష్ట నిఘా
- బాపట్ల ఎస్పీ తుషార్‌డూడి



పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో సమావేశమైన పోలీస్ అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం 'పల్లె నిద్ర' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాలతో ఎస్సై ఆపై స్థాయి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పాత నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తుల గహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి.. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం రాత్రి చందోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ చందోలు గ్రామంలోని హరిజనవాడలో, చీరాల డీఎస్పీ పి.జగదీష్‌నాయక్ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు 'పల్లె నిద్ర' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పల్లె నిద్ర అనేది పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లోనే రాత్రి పూట ఉండి, ప్రజలతో నేరుగా మాట్లాడటానికి, వారి సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. సమకాలీన సమస్యలకు తక్షణ పరిష్కారాలు కనుగొనడానికి, చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారం తెలుసుకోవడానికి, గ్రామ పరిధిలో నివాసముంటున్న కొత్త వ్యక్తులు, అనుమానితుల వివరాలను సేకరించేందుకు, స్థానికంగా వున్న స్థల వివాదాలు, వర్గ విభేదాలను తెలుసుకొనేందుకు నిర్వహిస్తున్న ఒక ప్రత్యేకమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు వారి పరిధిలోని గ్రామాలు, వార్డులలో రాత్రి పూట బస చేసి.. ఆ గ్రామంలోని ప్రజలతో సమావేశమై ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాల గురించి వివరించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అను విషయాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి గ్రామ పరిధిలో జరుగుతున్న ▶ 2లో

సోలార్ ద్వారా నాణ్యమైన విద్యుత్

సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి 8లో ▲

ఇసుకపై ఏసీబీ విచారణ

మైనింగు శాఖ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో



గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇసుక పెద్దఎత్తున అక్రమ రవాణా జరిగిన సంగతి తెలిసిందే.. పేరుకు అమ్మకాలు పెట్టి పక్కదారిన అప్పటి పాలకపక్షనేతలు దారి మళ్లించారు. ఇసుక విధానంపై వైసిపి నేతలే ఎన్నికల అనంతరం అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.. ఇక గత ప్రభుత్వహయాంలో ఇసుక అక్రమాలు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏసీబిని ప్రయోగించింది. రాష్ట్ర వ్యాప్తంగా మైనింగు కార్యాలయాల్లో తనికీలు చేపట్టారు. శనివారం నాడు జిల్లా మైనింగ్ డిడి కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు. జేపీ వెంచర్ అనే సంస్థకు ఇసుక కాంట్రాక్టు ఇచ్చారు. ఈ సంస్థను ఇసుకను ఎలా సరఫరా చేసింది? నిబంధనలకు అనుగుణంగా సరఫరా చేసిందా? లేక ఏమైనా తప్పిదాలున్నాయా? అనే కోణంలో రికార్డులను పరిశీలించారు. రీచ్‌ల నుంచి డంపింగు యార్డులకు తరలింపు.. ఇక్కడ నుంచి వినియోగదారులకు అమ్మకాలు ఎలా జరిగాయనే కోణంలో అన్ని రికార్డులను పరిశీలించారు. మైనింగ్ అధికారులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుకపై వచ్చిన అన్ని రకాల ఆరోపణలపై సమాచారం సేకరించే పనిలో పడ్డారు. ఎన్నికలకు ముందు ఇసుకపై తెలుగుదేశం నేతలు పెద్దఎత్తున ఆరోపణలు చేశారు. దీని బాగోతాలను వెలికితీసే పనిలో ఇప్పుడు అధికారికంగా దృష్టి సారించారు. రోజంతా తనిఖీలు చేపట్టారు.

మూడు గ్రామాల్లో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

భక్తుల జయరామిరెడ్డికి ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు మణికంఠరెడ్డి(18) నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. వీరు ముగ్గురూ పదోతరగతి నుంచి స్నేహితులు. ముగ్గురూ కలిసి శనివారం పోతిరెడ్డి లోకేశ్వరరెడ్డి బంధువుల వివాహానికి వెళ్లారు. అనంతరం సాగర్ బ్రాంచ్ కెనాల్‌లో ఈతకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండటంతో ముగ్గురూ గల్లంతయ్యారు. మతదేహాల కోసం అధికారులు గజ ఈతగాళ్లతో గాలిస్తున్నారు. లోకేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని కనుగొనగా.. మిగతా ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ముగ్గురు యువకుల మృతితో మూడు గ్రామాలలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

బూచేపల్లి పరామర్శ

లోకేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సందర్శించి.. నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

గొట్టిపాటి లక్ష్మీ ఆరా

టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ యువకులు గల్లంతయిన కెనాల్‌ను పరిశీలించారు. దర్శి సిఐ వై.రామారావు, ఎస్ఐ ఎం.మురళి, ఇతర అధికారులతో పాటు కుటుంబసభ్యులను అడిగి.. వివరాలు తెలుసుకున్నారు. ఎస్పీ, కలెక్టర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలను రప్పించైనా మిగిలిన యువకుల ఆచూకీ కనుగొనాలని కోరారు.


కెనాల్‌ను పరిశీలిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసమే 'పల్లె నిద్ర'

(మొదటిపేజీ తరువాయి)

అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను సమర్ధవంతంగా పరిరక్షించేందుకు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మరింత సమర్ధవంతంగా నేరాలను, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No: 1029/2023

IN

O.S.No : 33/2014

రాయసం ఆదిశేషు విఠల్‌బాబు (died) & ఇతరులు .....పిటీషనర్స్

Vs

తోటకూర నాగేశ్వరరావు (died) & ఇతరులు ..... ప్రతివాదులు

ప్రకటన

To

R-4) కొణిదెన శ్రీనాధ శర్మ S/o జానికిరామయ్య కొణిదెన. బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా.

R-5) కొణిదెన సతీష్‌బాబు S/o జానికిరామయ్య కొణిదెన, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా.

R-6) తోటకూర శ్రీనివాసరావు S/o లేట్ సుబ్బశివనారాయణ @ వెంకట శివనారాయణ కొణిదెన, బల్లికురవ మండలము, బాపట్ల జిల్లా.

పై దావా లో చనిపోయిన వాది యొక్క వారసులను చేర్చమని దాఖలు చేసిన పై నంబరు పిటీషన్‌లో మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు పిటీషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ పిటిషన్ ను తేది. 20-09-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారా గాని హాజరయి పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్.,
వాది తరుపు న్యాయవాది

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 215/2023

గానుగపెంట నారాయణ రెడ్డి ... వాది

వర్సెస్

యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి ... ప్రతివాది

To,

యెనిమిరెడ్డి బాల కోటిరెడ్డి,
తండ్రి అంకిరెడ్డి, బ్యాంకు కాలనీ, విశ్వనాధపురం,
పొదిలి, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబరు వాది దావా ప్రామిసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీమీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 20-09-2024 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 నిమిషములకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించ బడును తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 20-09-2024 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

పత్రికా ప్రకటన

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 1092/2020

O.S. NO: 30/2008

Between:

షేక్ భాషా (డైడ్) వగైరా ... పిటీషనర్లు/ వాదులు

V/s

బూదాటి సాంబశివరావు(డైడ్) వగైరా ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To

1) బూదాటి పార్వతమ్మ W/o బాలకోటయ్య (R12)
2) బూదాటి శ్రీనివాసరావు
S/o లేటు వెంకటసుబ్బయ్య (R14)
గుద్దెటి వారి వీధి, పొదిలి (V),(MD)
ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలోని 6 వ ప్రతివాది చనిపోయి నందున ఆయనకు మిమ్ములను వారసులుగా చేర్పించమని కోరి I.A No : 1032/20 న పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తే 05-09-2024 దిన వాయిదాగా ఉన్నది. కావున మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలకముగా తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి ఇట్లు
24-08-2024 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
B.A.B.L
పిటిషనరు తరపు అడ్వకేట్,అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 910/2021

IN

O.S.No: 79/2020

మదిరె చిన్న పేరన్నగారి రంగారెడ్డి
అలియాస్ వెంకట రంగారెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

పల్లె వెంకట లక్ష్మమ్మ వగైరాలు ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

1వ రెస్పాండెంట్ / ప్రతివాది

పల్లె వెంకట లక్ష్మమ్మ భర్త లేట్ కోటి రెడ్డి,
హిందూ, వయస్సు 71 సంవత్సరాలు,
గృహిణి, పార్ధసారధి నగర్,
నియర్ రామచంద్ర మిషన్,
ముంగమూరు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 02-09-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-08-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ ఒంగోలు 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A NO : 795/2022

ఇన్

OS NO : 331/2021

జూటూరి శివ కుమార్ ..... వాది

మరియు

జి.(గుమ్మడి) రఘునాథ్ ..... ప్రతివాది

To,

జి.(గుమ్మడి) రఘునాథ్.తండ్రి వెంకటేశ్వర్లు,
హిందువు, వయస్సు 45 సం.లు, నిర్మల్ నగర్,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టుద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 05-09-2024కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
తేది 24-08-2024. ఇట్లు

పొదిలి శ్రీనివాసులు,
న్యాయవాది, రూం నెం.11,
ఎ-బ్లాక్, న్యాయవాది సదన్,
జిల్లా కోర్టు ప్రాంగణం,
ఒంగోలు,ప్రకాశం జిల్లా.
సెల్ : 9440660695.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 79/2020

మదిరె చిన్న పేరన్నగారి రంగారెడ్డి
అలియాస్ వెంకట రంగారెడ్డి .. వాది

వర్సస్

పల్లె వెంకట లక్ష్మమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

పల్లె వెంకట లక్ష్మమ్మ భర్త లేట్ కోటి రెడ్డి,
హిందూ, వయస్సు 71 సంవత్సరాలు,
గృహిణి, పార్ధసారధి నగర్,
నియర్ రామచంద్ర మిషన్,
ముంగమూరు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 02-09-2024 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-08-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 280/2023

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ బి ఎం కాంప్లెక్స్ బ్రాంచి రిప్రెజెంటెడ్ బై సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఒంగోలు .... వాది

వర్సెస్

ఎల్. ఆర్. ఎంటర్ ప్రైజెస్ రిప్రెజెంటే డ్ బై ఇట్స్ ప్రొప్రైటర్ పోల్లపోతు అన్నపూర్ణ ... ప్రతివాది

To

పోల్లపోతు అన్నపూర్ణ, W/o నాగ ప్రసాద్
ప్రొప్రైటర్ ఎల్ఆర్ ఎంటర్ ప్రైజెస్,
షాప్ నెంబర్ 265 E ,ఎస్.బి.ఎం కాంప్లెక్స్,
ట్రంకు రోడ్డు, ఒంగోలు 523001 ప్రకాశం జిల్లా.
నివాసం:డోర్ నెంబర్ 46-1-18(A),
రాజరాజేశ్వరివీధి, రంగుతోట, ఒంగోలు,
ప్రకాశం జిల్లా

వాది దావా పరిహారము రాబట్టుకొను నిమిత్తం పై నెంబరు మీపై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేదీ : 20-09-2024 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ : 9397865123

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 323/2020

IN

O.S.No : 79/2020

మదిరె చిన్న పేరన్నగారి రంగారెడ్డి
అలియాస్ వెంకట రంగారెడ్డి .. పిటిషనర్/వాది

వర్సస్

పల్లె వెంకట లక్ష్మమ్మ వగైరాలు .. రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

1వ రెస్పాండెంట్ / ప్రతివాది

పల్లె వెంకట లక్ష్మమ్మ భర్త లేట్ కోటి రెడ్డి,
హిందూ, వయస్సు 71 సంవత్సరాలు,
గృహిణి, పార్ధసారధి నగర్,
నియర్ రామచంద్ర మిషన్,
ముంగమూరు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 02-09-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయం గా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 24-08-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), నరసరావుపేట

I.A No.258/2022 IN O.S. No. 37/2020

బిట్వీన్:-

గోరంట్ల సాయి ప్రసన్న ...పిటీషనర్ / వాది

Vs

గోరంట్ల రామాంజనేయులు వగైరాలు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R10) చింతిరాల శ్రీనివాసరావు S/o శేషయ్య నివాసం ఏల్చూరు గ్రామము, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

R13) కోట్ల లక్ష్మి కుమారి W/o అంజిరెడ్డి, కురిచేడు గ్రామం, దర్శి మండలం,ప్రకాశం జిల్లా.

R23) చింతిరాల జగదీశ్వరి W/o లేటు వెంకట్రావు, ఏల్చూరు గ్రామం, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా.

R25) చింతిరాల పూర్ణచంద్రరావు S/o లేటు వెంకట్రావు, ఏల్చూరు గ్రామం, సంతమాగులూరు మండలం,బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో ఐ.ఎ.నెం. 258/2022 నెంబరున పిటీషన్ దాఖలు చేయగా పై కోర్టు వారి నుండి మీకు నోటీసులు జారీ చేయగా మీరు నోటీసులు తీసుకొని కారణముగా ఈ పేపర్ ప్రకటన ద్వారా ఈ యొక్క నోటీసు నిమిత్తము ది. 2-09-2024 కు వాయిదా అయి ఉన్నది.సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి చట్ట ప్రకారం తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా: 2-09-2024.

ఇట్లు.

శ్రీ బి.అనిల్ కుమార్,
పిటీషనర్ తరుపు అడ్వకేట్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

IN THE COURT OF HON'BLE V ADDL. DISTRICT JUDGE (M.C.A.T) RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR

M.V.O.P. NO: 18 of 2023

Between:

Shaik Madar Sab

... Petitioner/Claimate

AND

Ch. Mallikarjun Rao & another

... Respondents/Respondent

TO

Shaik Abdul Razak S/o Khasim Peera Aged about Major, years, occ: Business R/o H.No.1-374/3, Prakasham Colony, Islampera First Line, Ongole, Prakasham District.

NOTICE

Take the Notice that above Claimants/Petitioners filed above M.V.O.P. for compensation against you. The case is posted to 09-09-2024 for your appearance or your Counsel. Hence, appear before the above said Court on **09-09-2024** at **10:30** am else or the matter will be decided as per law.

By Order of the court

AREKANTI SRINIVAS
Advocate
Flat No.17, Road No.2,
Chandrapuri Colony, L.B.Nagar.
Mobile No.96424 71665

ప్రజాశక్తి

ఆదివారం 25 ఆగస్టు 2024



కాలిబూడిదైన ద్విచక్ర వాహనం

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని పలు ప్రయివేటు పాఠశాలల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు శనివారం సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలతో, గోపికలతో పలు నృత్య రూపకాలతో అలరింపజేశారు. అరవింద సమగ్ర విద్యాకేంద్రం, వాసవీ విద్యానికేత్‌న, ఓంసాయి వికాస్ విద్యానికేతన్, శ్రీసాయి బాలాజీ హైస్కూల్, శ్రీసాయి చైతన్య హైస్కూల్, జిఎంఆర్ స్కూల్, లయోలా పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు వేడుకలు నిర్వహించారు.



మార్కాపురంలోని వాసవీ విద్యానికేతన్‌లో



శింగరాయకొండలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో

శింగరాయకొండ : శింగరాయకొండ శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ముందస్తు కష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ సూర్యారావు కష్ణాష్టమి యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలో ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరవేణి, స్కూల్ ఎఒ మధు, పిఇటి, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతం విద్యా సంస్థల్లో...

గీతం విద్యాసంస్థలో కష్ణాష్టమి వేడుకల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకష్ణుడు, గోపిక వేషధారణాలతో అలరించారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు ముద్దులొలికే చిన్ని కష్ణుడు వేష ధారణతొ ప్రదర్శించిన నత్యాలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో గీత విద్యా సంస్థ చైర్మన్ లక్ష్మణ్ మరియు ప్రిన్సిపల్ తాజురుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బేస్తవారిపేట : కంభం పట్టణంలోని వాసవీ విద్యానికేతన్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దులొలికే చిన్నారులు చిన్ని కష్ణయ్య , గోపికల వేషధారణలతో కోలాటం, నత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ వేడుకలలో వాసవీ విద్యాసంస్థల చైర్మన్ జి.సుబ్బరత్నం, డైరెక్టర్ కల్పన, ప్రిన్సిపల్ ఎల్,శ్రీనివాసరావు ఉపాధ్యాయుల తదితరులుపాల్గొన్నారు.



కంభంలోని ఈ వాసవీ విద్యాకేతన్‌లో...



శింగరాయకొండలోని గీతం విద్యా సంస్థల్లో..

వివాహవేడుకల్లో గ్రూపుల ఘర్షణ ఐదుగురికి గాయాలు

- మూడు బైకులు దహనం


ప్రజాశక్తి-టంగుటూరు

వివాహ వేడుకల్లో ఇరు గ్రూపు గూపుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఐదుగురికి గాయాలయ్యాయ. ఈ ఘటన మండల పరిధిలోని పొందూరు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ కథనం ప్రకారం... పొందూరు హనుమంతరావు,గోవిందమ్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు టంగుటూరు వాణీ నగర్ కు చెందిన వారు హాజరయ్యారు. ఊరేగింపు సమయంలో డిజె సౌండు పెంచాలని వారు కోరారు. అందుకు మరో గ్రూపు వారు అంగీకరించలేదు. దీంతో ఇరు గ్రూపుల మధ్య వాగ్వాదం చేసుకుంది. చివరకు ఘర్షణ పెద్దదైంది. కర్రలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. మూడు బైకులను తగుబెట్టుకున్నారు .బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

వివాహ వేడుకల్లో మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గొర్రెపడియా గ్రామానికి చెందిన మేడిదల రామకోటయ్య కుమారుడు వివాహ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణ చంద్రరావు, ఎఎంసి మాజీ చైర్మన్ జి. రామయ్య చౌదరి, నాయకులు నర్సారెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి స్వామి

పంటలు సాగు చేయని భూములను గుర్తించండి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పంటలు సాగు చేయని భూములను గుర్తించాలని డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, ఎఒ సుధాకర్ తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో వ్యవసాయశాఖ, సర్వే అధికారులు, విఆర్‌ఒలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గత ఐదు సంవత్సరాలుగా సాగుచేయని భూములను గుర్తించాలన్నారు. ఆ భూములు ఎందుకు సాగు చేయలేదో వివరాలు సేకరించి పూర్తి స్థాయి నివేదికలు తయారు చేయాలన్నారు. రెవెన్యూ , వ్యవసాయ శాఖ, సర్వే అధికారులు కలిసి సాగు చేయని భూములను క్షేత్రసాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, సర్వే అధికారులు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

నిరుపయోగంగా ఆర్ఒ ప్లాంట్

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని నాగేండ్ల ముడుపు మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. ఈ పాఠశాలలో 120 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నాడు-నేడు పేజ్-1 పథకంలో రూ. 1.50 లక్షలతో ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ కేవలం నెల రోజులు మాత్రమే పని చేసింది.అనంతరం మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. గంత్యరం లేక విద్యార్థులు తమ ఇంటి వద్దను బాటిళ్లలో తాగునీరు తెచ్చుకుంటున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో వంట తయారీకి ఆర్ఒ ప్లాంట్ నీటినే వినియోగించేవారు. ప్లాంట్ మరమ్మతులకు గురికావడంతో వంట తయారీకి కూడా నీరు లేక అవస్థలు పడుతున్నారు. ఆర్ఒ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలని టెక్నీషియన్‌కు అనేక సార్లు ఫోన్ చేసినా ఫలితం లేకుండా పోయిందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆర్ఒ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి తమ పిల్లలకు శుద్ధ జలాన్ని అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన ఆర్ఒ ప్లాంట్

ఆగిఉన్న టిప్పర్‌ను ఢీకొన్న బైకు.. వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-పొదిలి

ఆగిఉన్న టిప్పర్‌ను వెనుక నుంచి బైకు ఢీకొన్న ఘటనలో ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధి లోని కాటూరివారిపాలెం శివారు ప్రాంతంలో శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా నిడబ్రోలుకు చెందిన కాట్రగడ్డ కిశోర్‌కుమార్(64) గత కొంతకాలంగా పొదిలి ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఒంగోలు నుంచి పొదిలి వస్తున్నాడు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్నాడు. దీంతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఎస్ఐ వి.వేమన ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



మృతిచెందిన కిశోర్‌కుమార్

దోషులను కఠినంగా శిక్షించాలని నిరసన



అద్దంకిలో మాట్లాడుతున్న కావూరి రఘుచంద్



కొల్లూరులో ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - అద్దంకి

కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమిత అత్యాచారం, హత్యకు నిరసనగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం శనివారం నిర్వహించారు. పట్టణంలోని విద్యాసంస్థల విద్యార్థులు ర్యాలి నిర్వహించారు. బంగాళా రోడ్డులోని అంబేద్కర్ బొమ్మ వద్దకు చేరారు. అక్కడి నుండి పొట్టి శ్రీరాములు బొమ్మ, మెయిన్ రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం వరకు చేరి అక్కడ మానవ హారంగా ఏర్పడి నిరసన తెలిపారు. పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మనం త్రిమూర్తులు, ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కావూరి రఘుచంద్ మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలు పేపర్లకే పరిమితమని అవుతున్నాయని అన్నారు. దేశంలో ప్రతిరోజు మోమిత లాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఇవి పునరావృతం కాకుండా ఉండాలంటే దోషలపై కఠిన శిక్షలు వెంటనే అమలు చేసి చూపాలని అన్నారు. దోషులు ఎవరనేది తెలిసి కూడా ఉదాసీన వైఖరి ఆలంబిస్తుంటే ప్రజా ప్రతిని ధులకు మహిళల పట్ల, చట్టాల పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. జెవివి నాయకులు డాక్టర్ వై హను మంతరావు మాట్లాడుతూ కలకత్తా ఆర్జీకర్ వైద్య కళాశాల, హాస్పిటల్ నందు పిజి విద్యార్థిగా, జూనియర్ డాక్టర్గా రెస్ట్‌లెస్ టైం గడుపుతూ మదమెక్కిన కామందుల గుంపు చేతిలో అశువుల బాసిన సంఘటనకు దేశ ప్రజలందరూ సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. దేశ ద్రోహులు ఎవరో కాదని, ఈ దోషులను కాపాడుతున్న ప్రజాప్రతి నిధులు, అధికారులే ద్రోహులని అన్నారు. దోషలను కటినంగా శిక్షించే వరకు ప్రజాసంఘాల పోరాటాలు ఆగవని అన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కామర్స్ లెక్చరర్ పద్మావతి మాట్లాడుతూ దేశ అభివృద్ధి గురించి మాట్లాడే నాయకులు ముందు మహిళలకు రక్షణకల్పించా లని కోరారు. మహిళ రక్షణ చట్టాలు పేలని తూటాలేనని అన్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంకు వెళ్లి వితపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు, సిఐటియు కార్యదర్శి తిరుపతిరెడ్డి, అడ్వకేట్ గంగాధర్, అంగన్‌వాడి మహిళలు అంకం చంద్రమతి, టి పార్వతి, డి మనోలత, వి జయలక్ష్మి, ఆర్ ప్రమీల, పిసిహెచ్ కోటయ్య, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, రాయల్ జూనియర్ కాలేజీ, శ్రీ చైతన్య స్కూల్ అండ్ కాలేజీ, బాలికల హై స్కూల్, భాష్యంస్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

బైకులపై ఫీట్లు చేసే ఆకతాయిలపై చర్యలు తీసుకెవాలి

శ్రీ చైతన్య జూనియర్ కాలేజిలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్ జోష్న స్పందించి తీరు అందరినీ ఆలోచింపజేసింది. కాలేజీలు, స్కూల్స్ వదిలే సమయంలో ఆకతాయిలు బైకుల సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలతో బైకులపై ఇద్దరికి మించి హల్చల్ చేస్తున్నారని చెప్పారు. బైకులపై సర్కస్ ఫీట్స్ చేస్తూ బాలికలను టార్గెట్ చేస్తూ విన్యాసాలు చేసే ఆకతాయిలపై పట్టణ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొల్లూరు : కలకత్తా ఆర్‌జి కార్ జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హత్యను నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, సిఐటియు నిరసన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు మాట్లాడారు. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లకే భద్రత లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మహిళలపై అత్యాచారం, హత్య ఘటనలపై కఠినమైన చట్టాలు తీసుకొచ్చి త్వరితగతిన విచారణ జరిపి నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని అన్నారు. అలా జరిగినప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అన్నారు. డాక్టర్ హత్య ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును తప్పు పట్టారు. వెంటనే కేసును సిబిఐకి అప్పగించి త్వరితగతిన విచారణ పూర్తిచేసి అసలైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమానికి ప్రజలు తోడైతే ఎవరూ ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభిషేక్, చైతన్య విద్యా విహార్, సాయి వాసవి స్కూల్ విద్యార్థులు, జివిఎస్ఆర్ అండ్ ఎఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

రేపల్లె : కోలకత్తాలోని ఆర్ జి కార్ ఆస్పత్రిలో డాక్టర్ అత్యాచారం, హత్యను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. బస్ స్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. జస్టిస్ ఫర్ మౌమిత, నిందితులను కఠినంగా శిక్షించాలని, సేవ్ గర్ల్స్, సేవ్ ఇండియా, నో సేఫ్టీ నో వర్క్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి అసలైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థినులు, మహిళలకి రక్షణ కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాలని కోరారు. కేంద్ర, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను పట్టుకోని అరెస్టు చేయడంలో విఫలం చెందాయని ఆరోపించారు. ఒక మహిళగా ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగుతూ మహిళలకు రక్షణకల్పించలేకపోవడం సిగ్గుచేటన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిందితులను కాపాడే విధంగా ప్రిన్సిపల్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించి సంజయ్ ఘోషను వేరే కళాశాలకు ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. న్యాయంకోసం ముఖ్యమంత్రి రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలియచేసి కూడా దోషులను పట్టుకోపోవటం, శిక్షించకపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సిబిఐ విచారణ త్వరగా పూర్తిచేసి అసలైన నిందితులను పట్టుకుని శిక్షించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వై నవీన్, పి ఏలీయా, వై నాగార్జున, బి వంశీ, పి నికిత, పి భవాని, డివైఎఫ్ఐ నాయకులు కె గోపి, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

చీరాల : కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రేఖా ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక గడియార స్థంభం సెంటర్లో నిరసన తెలిపారు. వైద్యురాలి హత్య కేసులో దోషలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ మౌమితకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొస్తున్న అవి సరైన పద్ధతిలో అమలు కాలేకపోవడంతో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రాణాలు పోసే డాక్టర్లకే రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు ఏ విధంగా రక్షణ ఉంటుందో అర్థం కావడం లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు. నామ మాత్రపు చర్యలతో సరిపెడుతున్నారని అన్నారు. నాడు ఢిల్లీలో, నేడు కలకత్తాలో ఇలాంటి ఘటనలు అనేక చోట్ల నిత్యం జరుగుతూనే ఉంటున్నాయని అన్నారు. ఇటీవల మండలంలోని ఈపురిపాలెంలో యువతీపై జరిగిన ఘటనలతో మహిళలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే పోలీసులు నిష్పక్షపాతకంగా విచారణ చేసి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠిన శిక్షించాలని కోరారు. ప్రాజెక్టు నాయకురాలు సుజీవన, సులోచన, అనిత, లక్ష్మి, లత, సంధ్య, వేటపాలెం పాజెక్టు గౌరవ అధ్యక్షులు ఎం వసంతరావు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు పాల్గొన్నారు.



రేపల్లెలో ఎస్ఎఫ్ఐ నిరసన ప్రదర్శన



చీరాలలో నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



వివాహ వేడుకలకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్

వివాహ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

మండలం కొటికలపూడి గ్రామంలో కమ్మ శ్రీనివాసరావు, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె వివాహం వేడుకలకు హాజరై వధువు ప్రసన్నను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించారు. గ్రామస్థులతో కొద్దిసేపు గ్రామంలో పరిస్థితులపై చర్చించారు. నూతన వధూరులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఏలూరి చేతులు మీదుగా అవార్డు అందుకున్న దేవిశ్రీ

విద్యార్థికి అవార్డు బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

ఒంగోలు సృష్టి ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థిని ఆదిపూడి దేవిశ్రీ 150 అడుగుల వెడల్పున చిత్రీకరించిన మహాత్మ గాంధీ వాటర్ పెయింట్ చిత్రమునకు లభించిన గిన్నిస్ అవార్డును శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో శనివారం అందుకున్నారు. చిత్ర లేఖనంలో అసమాన ప్రతిభా పాటవాలు చాటుతున్న చిన్నారి దేవిశ్రీ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ ఆమెను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి తమ తోడ్పాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో చిన్నారి తల్లి, దండ్రులు ఆదిపూడి నరేంద్ర, నాగలక్ష్మి పాల్గొన్నారు.



ఇంద్ర బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

'ఇంద్ర' బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఆర్టీసీ డిపోలో నూతన ఇంధ్ర బస్సు సర్వీసులను ఎంఎల్ఎ మద్దులూరి మాలకొండయ్య శనివారం ప్రారంభించారు. చీరాల నుండి హైదరాబాద్‌కు ఏర్పాటు చేసిన రెండు ఇంద్ర బస్సులో ప్రయాణించి అయన తొలి టికెట్ తీసుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఉచిత ప్రయాణానికి అవసరమైన మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వంతో ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆర్టీసీ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఇంద్ర బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యం కోసం భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బస్టాండు పరిసాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రయాణి కులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్యామల, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తూర్పుకొప్పెరపాడులో మంత్రి గొట్టిపాటి పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో ఉదయగిరి వారి వంశదేవత చిన్న అంకమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి వంశస్థులు నూతనంగా నిర్మించిన ఆలయంలో చిన అంకమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన ఆలయానికి పూనాటి రామాంజనేయులు 15 సెంట్లు స్థలాన్ని సమకూర్చగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం అందించారు. నిర్వహకులు ఉదయగిరి వెంకటేశ్వర్లు, రామయ్య, ఆంజనేయులు సారధ్యంలో మేళ తాళాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాదెండ్ల నరసింహారావు, ఎనికపాటి శ్రీనివాసరావు, గొల్లపూడి అంజయ్య, పెంట్యాల సుబ్బారావు, మాజీ జడ్పిటిసి కెవి సుబ్బారావు, తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, మస్తాన్‌వలి, గుర్రం ఆదిశేకర్, ఓబుల్ రెడ్డి, జగన్, అల్లమనేని బ్రహ్మానంద స్వామి, ఆదిరెడ్డి, సుబ్బారెడ్డి, శేషగిరి, రవిబాబు, కాజా, జెకెసి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఎనికపాటి సింగయ్య ఇంట జరిగిన వివాహ వేడుకలో మంత్రి గొట్టిపాటి పాల్గొని వరుడు వాసును ఆశీర్వదించారు.



తూర్పు కొప్పెరపాడు గ్రామస్తులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

శాంతిభద్రతలపై దృష్టి పెడతా..

బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల డీఎస్పీగా జి.రామాంజనేయులు శని వారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించి శాంతిభద్రతలపై దృష్టి పెడతానన్నారు. సముద్రతీర ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలతో పాటు, గంజాయి అక్రమ రవాణా నిరోధించేందు కోసం కఠిన చర్యలు తీసుకుంటానన్నారు.



డీఎస్పీ రామాంజనేయులు

పేమెంట్‌లో కొంత జాప్యం జరుగుతోంది..

డిఎంహెచ్ఒ డాక్టర్ సురేష్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 22వ తేదిన 'మాటల్లోనే..చేతల్లో లేదు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2023 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పిఎంఎంవివై 2.0 వెర్షన్‌లోకి పంపబడ్డాయన్నారు. కానీ లబ్ధిదారుల ప్రాజెస్ చేయడానికి ఇంకా యాక్సస్ ఇవ్వలేదని చెప్పారు. ఇచ్చిన వెంటనే పేమెంట్ కోసం స్టేట్ నోడల్ ఆఫీసర్ లాగిన్‌కు పంపుతామన్నారు. అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ పథకాల గురించి గర్భవతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వెను వెంటనే వారి వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. కానీ స్టేట్ నోడల్ ఆఫీసర్ లాగిన్ నుండి పేమెంట్‌లో కొంత జాప్యం జరుగుతుందని చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 23వ తేదిన 'శ్రమకు తగ్గ ఫలితమేది..? ఫలసేకరణ సహకారం శూన్యం, చెంచుల శ్రమను దోచుకుంటున్న గిరిజన సహకార సంస్థ ఉద్యోగులు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఏ సురేష్ కుమార్ స్పందించారు. గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటిలో గిరిజనులు సేకరించే వస్తువుల ధరలను గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ విశాఖపట్నం వారు నిర్ణయిస్తారు. గిట్టుబాటు ధరలు బాగుగా ఎండిన, నాణ్యమైన ఫలములకు మాత్రమే ఉంటుంది. బాగుగా ఎండిన, నాణ్యమైన అటవీ ఫలసాయములను తెచ్చి కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పొందాలని కోరారు.



కేక్ కట్ చేస్తున్న మాగుంట, దామచర్ల

స్థానిక వార్తలకు ఎప్పుడూ ఆదరణ: మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శాటిలైట్ ఛానళ్ళ వార్తలతో పాటు స్థానిక వార్తల ప్రసారాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. స్థానిక ట్రంక్ రోడ్డులో వెంకరమణ బ్రాడ్ కాస్టింగ్ 'డి' ఛానల్‌ను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడసుజాత ప్రారంభించారు. వెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్ సంస్థ ద్వారా డి ఛానల్ ఏర్పాటు చేసిన ఎమ్‌డి డాక్టర్ కె.సీతారామయ్య, మిత్ర బృందాన్ని మాగుంట అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, శింగరాజు రాంబాబు, బండారు మదన్, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని దదర్మ, సూర్యశ్రీ వికలాంగుల ట్రస్టు ఫౌండర్ చైర్మన్ మండవ మురళీకృష్ణ, కార్పొరేటర్లు అంబూరి శ్రీనివాస్, చింతపల్లి గోపిచంద్, మలగా రమేష్ పాల్గొన్నారు.

తిమ్మాపూరంలో ఈ-పంట నమోదు తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ ఈపంట నమోదును తనిఖీ చేశారు. సాగులో ఉన్న ప్రత్తి, కంది, మిరప అన్ని రకాల పంటలను గ్రామ స్థాయి అధికారులు పొలాల దగరికి వెళ్లి పంట నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంట నమోదు చేయు ముందు రోజు గ్రామంలో దండురా వేయించి ఆ పరిధిలో ఉన్న రైతులతో కలసి పంట పొలాలను సందర్శించి ఈ పంట నమోదు చేయాలన్నారు. ఈపంట నమోదును సెప్టెంబర్ 15వ తేదిలోపు పూర్తి చేయాలన్నారు. పత్తి పంటకు బదులుగా కంది,, మినుము పంటలు సాగు చేయాలని తెలిపారు. పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, విఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.



ఈ-పంట నమోదు తనిఖీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఉపకార వేతనాలు

పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం

తపాలా బిళ్లలను సేకరించే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తామని మార్కాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ జి.వి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. భారత తపాలా శాఖ బిళ్లల సేకరణను ప్రోత్సహించేందుకు 'దీన్ దయాల్ స్పర్శ యోజన' అనే కొత్త పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద తపాలా బిళ్లలను సేకరించాలనే ఆసక్తి ఉన్న 6,7,8,9వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందజేస్తామని తెలిపారు. ఎంపిక ప్రక్రియ రెండు అంచెలుగా నిర్వహిస్తామని చెప్పారు. వ్రాత పరీక్ష, ప్రాజెక్టు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థి ఖచ్చితంగా 6-9వ తరగతి గుర్తింపు పొందిన పాఠశాలలో విద్య అభ్యసించాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ప్రతి నెలా రూ. 500 చొప్పున ఏడాదికి రూ. 6వేలు ఇస్తామన్నారు. స్కాలర్‌షిప్ నగదు విద్యార్థులు, తల్లిదండ్రుల పోస్టాఫీస్ లేదా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు సంయుక్తంగా ఖాతాకు బదిలీ చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం దగ్గరలోని పోస్టాఫీసులో సంప్రదించాలన్నారు.

5 వేల మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగాఇ సార్డ్స్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ ఆర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కొలుకుల, చిన్న కొలుకుల, చెన్నరాయునిపల్లి, అంకమ్మగూడెం, గంగుపల్లి, గుర్రపుశాల, వెంకటాద్రిపాలెం తదితర గ్రామాల్లోని పేదలకు జామ, దానిమ్మ, కానుగ, మూలగ, నిమ్మ, చింత, టేకు, నేరెడు తదితర రకాల ఐదు వేల మొక్కలను పంపిణీ చేశారు. అలాగే గర్భవతులు, బాలింతలను దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంటి దగ్గర స్థలం ఏర్పాటు చేసుకొని ఎనిమిది రకాల కూరగాయల విత్తనాలు వేసుకొని పండించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సార్డ్స్ బాల ప్రకాశం సిబ్బంది మహాలక్ష్మి, రామలక్ష్మి, శశి మోహన్, సుప్రియ, గురవయ్య, ధర్మా నాయక్, సుధాకర్, చిన్నబాబు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైపాలెం ఏరియా వైద్యశాలలో..

మరమ్మతులకు నోచని వాటర్‌ప్లాంట్

తాగునీటికి ఇబ్బందులు పడుతున్న రోగులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణం లోని ప్రభుత్వ ఏరియా వంద పడకల వైద్యశాలలో సురక్షిత మంచినీటి సదుపాయం లేక రోగులు అల్లాడుతున్నారు. బయట లీటరు రూ.5 చొప్పున కొనుగోలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో గత రెండేళ్ల క్రిందట అప్పటి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ఆ ప్లాంట్ రోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది. అది ఆరు నెలలు మాత్రమే పనిచేసింది. అప్పటినుంచి ఇప్పటి వరకు దానిని పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. దీంతో రోగులు, రోగుల వెంట వచ్చే సహాయకులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయట మినరల్ వాటర్ కొనుగోలు చేసుకొని తాగు తున్నారు. రోగుల ఇబ్బందులను గుర్తించి ఆసుపత్రి అభివృద్ధి నిధులతోనైనా వాటర్ ప్లాంట్‌కు మర మ్మతులు చేయించి.. సురక్షిత మంచినీటి సదుపాయం అందు బాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్



కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ దొంతా నిఖిలా కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో శ్రీకృష్ణుడు, గోపిక, రాధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణల జీవితచరిత్రలను ప్రిన్సిపాల్ దొంతా నిఖిలా కిరణ్ విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంచి వేషధారణతో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఏవో రవికుమార్, ఉపాధ్యాయులు చంద్ర, మున్ని, అరుణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో..

యర్రగొండపాలెం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు శనివారం ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురు శ్రీకృష్ణ వేషధారణలో, బాలికలు గోపికలు వేషధారణలో ఉత్సాహంగా ఉట్టి కొట్టి, నృత్యాలు చేస్తూ అందరిని అలరింపజేశారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం కృష్ణ, స్కూల్ ఫ్లోర్ ఇంచార్జి మహాలక్ష్మి, కృష్ణకుమారి, అరుణ పాల్గొన్నారు.

చైతన్య స్కూల్‌లో..

ఒంగోలు: స్థానిక మంగమూరు రోడ్డులోని చైతన్య స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు.



కృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

26న శ్రీకృష్ణుని వేషధారణ పోటీలు

ఈ నెల 26న కృష్ణాష్టమి సందర్భంగా ఒంగోలు, మంగమూరు రోడ్డులోని ఫ్రీడమ్‌బర్డ్స్‌లో ఉదయం పది గంటలకు చిన్నారులతో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల పోటీలు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ నాయుడు మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలిపారు.

ఎరిక్షన్‌బాబును కలిసిన ఎస్ఐ మహేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి మహేష్ శనివారం మార్కాపురంలోని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు క్యాంపు కార్యాలయంలో ఎరిక్షన్‌బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా, పూల మొక్కతో సన్మానించారు.



ఎరిక్షన్‌బాబుకు మొక్క అందజేస్తున్న ఎస్ఐ మహేష్

వైపాలెం ఎస్ఐగా చౌడయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఎస్సైగా పి చౌడయ్య శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చౌడయ్య మాట్లాడుతూ యర్రగొండ పాలెం ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.



ఎస్ఐ చౌడయ్య

సోలార్ ద్వారా నాణ్యమైన విద్యుత్

సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - ముండ్లమూరు

సోలార్ విద్యుత్ ద్వారా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించనున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామంలో 16 ఎకరాల్లో రూ.15కోట్ల వ్యయంతో నిర్మించిన సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వంలో ఒక మెగా వాట్ విద్యుత్తు ఉత్పత్తి చేయకపోవడంతో లో వోల్టేజీ, కరెంటు కోతలు విధించారని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. విండ్, హైడ్రోజన్, కుసుమ సంస్థల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం విద్యుత్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. సబ్సిడీతో విద్యుత్ ఉత్పత్తి చేయడానికి చర్యలు చేపట్టమని అన్నారు. ఈపాటికే రాష్ట్రంలో 46వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు. కండక్టర్ రావటం కొంచెం ఆలస్యమైందని తెలిపారు. అవి వచ్చిన వెంటనే రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నాయని అన్నారు. చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి రాగి తీగలనే కొనే దుకాణాల యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అణువుగా 58 రోజుల్లో మారుమూల గ్రామమైన మారెళ్ళలో 4మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించడం మంచి పరిణామన్నారు. ఈ సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మారెళ్ళలోని విద్యుత్ సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయడం ద్వారా మారెళ్ళ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వ్యవసాయ గ్రామాలకు పగటిపూట విద్యుత్తు సరిపోతుందని అన్నారు. తక్కువ ఖర్చుతో ప్రభుత్వానికి సోలార్ విద్యుత్తుతో ఉత్పత్తి చేసిన కొల్లా అశోక్ కుమార్‌కు లాభం చేకూరుతుందని అన్నారు. రైతులు సాగర్ నీరు లేదని, పంటలు ఎండిపోతున్నాయని తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. రెండు మూడు రోజుల్లో నాగార్జున సాగర్ సిఈతో మాట్లాడి నీరు వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. రాజానగరం, మోదేపల్లి మేజర్లకు సాగర్ నీటిని విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో పర్చూరు ఎంఎల్ఎ ఏలూరు సాంబశివరావు, అద్దంకి మాజీ ఎంఎల్ఎ బాచిన చెంచు గరటయ్య, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, విద్యుత్ ఎస్ఇ కెవివి సత్యనారాయణ, డిఈ ఎస్‌కె కరీం, ఎడిఈ కె పిచ్చయ్య, ఎఈ వీరబ్రహ్మం, ఐఎల్ఐఓఎస్ సిఇఒ నవీన్, ఉన్నాం సీఈఓ అశోక, కంపెనీ ఇంజనీర్లు, టిడిపి నాయకులు మారెళ్ళ సుంకర రాఘవరెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, మట్ట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


సోలార్ పవర్ ప్లాంటు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

రంగస్థల నటి పద్మావతి మృతి

ప్రజాశక్తి - అద్దంకి


బండారు పద్మావతి (60)

ప్రముఖ రంగస్థలం నటుడు బండారు రామారావు కుమార్తె బండారు పద్మావతి (60) నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల్లో క్యాన్సర్ వ్యాధి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని ఆమె సమీప బంధువు ఆనందరావు తెలిపారు. పట్టణంలోని నంబూరి వారిపాలెం చెందిన బండారు పద్మావతి ప్రముఖ రంగస్థలం నటి, రేడియో ఆర్టిస్టుగా అనేక ప్రదర్శనలు ఇచ్చిందన్నారు. ప్రముఖ కవి సి నారాయణరెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మహానటి అన్నారు. రంగ స్థలం నటి పద్మావతి నెల్లూరు జిల్లాలో అనేక స్టేజి ప్రోగ్రాంలలో మంచి గుర్తింపు పొందారని అన్నారు. స్వర్గీయ చీమకుర్తి నాగేశ్వరరావుతో కలసి అనేక పాత్రలు పోషించిందన్నారు. మంచి గాయని మణి అని, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఆమె మృతికి పట్ల నంబూరు వారిపాలెం ప్రజలు తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



మాగుంట కళాశాల్లో ప్రారంభించిన డిజిటల్ క్లాస్ రూమ్

డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక వాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌ను శనివారం ప్రారంభించారు. ఈ డిజిటల్ క్లాస్‌కు కావలసిన ప్రొజెక్టర్, వాల్ స్క్రీన్, ట్రాలీ స్పీకర్‌ను అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు, కేంద్ర పోస్టల్ అసిస్టెంట్ ఆఫీసర్ పోతిరెడ్డి శివారెడ్డి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారని కళాశాల ప్రిన్సిపాల్ మేకల ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా శివారెడ్డిని ఆమె అభినందించారు. ఈ కళాశాల్లోనీ ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ తీసుకొని, అంతర్జాతీయ స్థాయిలో ఎదిగి, తోటి విద్యార్థులు, క్రీడాకారులకు తోడ్పాటు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఫిజికల్ డైరెక్టర్ మేకల సీతారామిరెడ్డి అన్నారు. ఈ డిజిటల్ క్లాస్‌కు సంబంధించిన ప్రొజెక్టర్‌ను రోటరీ క్లబ్ క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, వాల్ స్క్రీన్‌ను తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - పర్చూరు


మొక్కలు నాటుతున్న కృష్ణమోహన్

పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యత వహిం చాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అన్నా రు. మండలంలోని కొల్లవారి పాలెం గ్రామ చెరువు కట్టమీద పర్యావరణ పరిరక్షణ లో భాగంగా శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగుబడి సుబ్బారావు, నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

ఈనాం భూములకు పట్టాలు అందజేస్తాం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గోపాపురం ఈనాం ఎస్టేట్ భూములు సాగు చేస్తున్న రైతులకు దశాబ్దాల నాటి సమస్యలకు గ్రామ సభ ద్వారా శాశ్వత పరిష్కారం కానున్నదని తహశీల్దారు కె ఈరవిబాబు తెలిపారు. మండలంలోని ఏల్చూరు సచివాలయంలో శనివారం జరిగిన గ్రామ సభలో గోపాపురం ఎస్టేట్ ఈనాం భూములు సాగుదారుల గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రైతులకు త్వరలోనే పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. గోపాపురం ఎస్టేట్‌లో సర్వే నంబర్ 134లో 688 ఎకరాలను 590మంది రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. అడవిపాలెం, కామేపల్లి, ఏల్చూరు, పుట్టావారిపాలెం గ్రామాలకు చెందిన కొందరు రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల వారీగా భూమి అనుభవ దారులుగా ఉన్న రైతులు వారి వద్ద ఉన్న దస్తావేజులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచి మందా సూరిబాబు, డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు, ఇంచార్జ్ ఆర్ఐ సయ్యద్ కరీం, సర్వేయర్ సాంబశివరావు, టిడిపి నాయకులు గాలెయ్య, జి సురేష్, వీఆర్ఒలు, రైతులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దారు కె ఈరవిబాబు

పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు పాఠాలను కష్టంతో కాకుండా ఇష్టంతో పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రెహానా అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ గర్ల్స్ హైస్కూల్లో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. ప్రతి విద్యార్థి కృషి, పట్టుదలతో చదివి తల్లి, దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రేమ పేరుతో అమ్మాయిలు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మంచి నడవడికతో విద్యార్థులు నడుచుకోవాలని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా న్యాయ సేవాధికారి సంస్థకు ఒక కార్డు రాసినట్లయిత పరిష్కరించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి రమేష్ బాబు, ఈశ్వరరెడ్డి, వినీల, పాఠశాల హెచ్‌ఎం కృష్ణమోహన్, పారా లీగల్ వాలంటీర్ సాయి కృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి రెహానా

వరి పంటల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని కొత్తపాలెం, చేరుకురు, రమనాయపలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో వెద పద్ధతిలో వేసిన వరి పొలాలను ఎడిఎ ఎన్ మోహనరావు శనివారం పరిశీలించారు. రైతులకు వెద పద్ధతిలో సాగు ఖర్చులు తక్కువగా ఉంటాయని తెలిపారు. వెద పద్ధతిలో ఏకరాకు 15కేజీల విత్తనం సరిపోతుందని తెలిపారు. ఈ విధానంలో వరి వెద పెట్టిన వెంటనే కలుపు మందులు పిచికారీ చేయాలని చెప్పారు. ఏకరాకు 400ఎంఎల్ ప్రిటలాక్లోర్ కలుపు మందు పిచికారీ చేయాలని చెప్పారు. వరి పైరు 25 రోజులప్పుడు ఏకారాకు 100ఎంఎల్ నామినీగోల్డ్ కలుపు మందు పిచికారీ చేయాలని తెలిపారు. వెద పద్ధతిలో పైరు 10రోజులు ముందే కోతకు వస్తుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చని తెలిపారు. పర్యటనలో ఆయన వెంట విఎఎలు, రైతులు పాల్గొన్నారు.


శతావధానం నిర్వహిస్తున్న బాలసుబ్రహ్మణ్యం

సాహితీ సుమ సౌరభం సంపూర్ణ శతావధానం

ప్రజాశక్తి - అద్దంకి

సాహిత మిత్ర మండలి ఆధ్వర్యంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు తరపున చిన్నిశాంతయ్య, పిచ్చమ్మ సేవా సదనంలో సంపూర్ణ శతావధాన లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. అవధాన కంఠీరవ, అవధాన సుధాకర శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం 4వ శతావధానం మొదలై 3రోజులపాటు జరుగుతుందని తెలిపారు. సాహితవేత్త గాడేపల్లి దివాకర దత్తు కొప్పురపు కవుల ఆశుకవితా వైభవాన్ని వివరించారు. ఒక గంటలో ఆశువుగా 720 పద్యాలు, అరగంటలో 360 పద్యాల్లో మను చరిత్రను రచించారన్నారు. 'చమత్కార శబ్దార్థముల గారడి అవధానం' అని ఆధ్యాత్మిక గ్రంథరచయిత పోలూరి వేంకట శివరామ ప్రసాదరావు అన్నారు. కవితల పుట్టిల్లు కొప్పరపు వారిల్లని, అద్దంకి సీమలోని బల్లికురవ దగ్గర కొప్పరం వారి నివాసమని, పద్యం పాతబడలేదనడానికి సాక్ష్యం అవధానమని పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అన్నారు. వివిధ జిల్లాలుకు చెందిన 25మంది పృచ్ఛకులు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు భోజన వసతి కల్పించారు. చుండూరి మురళీ సుధాకరరావు, కూకట్ల సుబ్బారావు, డివిఎం సత్యనారాయణ, డాక్టర్ యు దేవపాలన, చిన్ని మురళీకృష్ణ, చప్పిడి వీరయ్య, లక్కరాజు శ్రీనివాసరావు, బి పురుషోత్తం, దుర్భాకౌండిన శాయి, ఎం కృష్ణకిషోర్, బంధా వేంకటకృష్ణ శక్తిధర్, శేషతల్పశాయి, ఈదుమూడి ఆంజనేయులు, అన్నమనేని వెంకటరావు, వారణాసి రఘురామశర్మ, నిమ్మరాజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - వేమూరు

స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కోడిపరు ఫీడర్ కింద విద్యుత్ వైర్ల మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8:30 నుండి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ వెంకటేశ్వరరావు తెలిపారు. దీనివలన వేమూరు పొలాలకు, వరాహపురం, బేతేలాపురం, బూతుమల్లి, బలిజెపల్లి, ముసలపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

పంచాయతీ నుంచి చెల్లించలేదనడం విడ్డూరం

పాలకవర్గ సభ్యుల ఆరోపణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు పంచాయతీలో పారిశుద్ధ కార్మికులు తీసుకున్న ట్రాక్టర్ల విషయంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ నుండి ఎలాంటి చెల్లింపులు జరపలేదని చెప్పటం విడ్డూరంగా ఉందని పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆరోపించారు. పంచాయితీకి గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ నుంచి అత్యవసర నోటీసులు పంచాయతీ కార్యదర్శి పేరుతో జారీ అయినట్లు తెలిపారు. పంచాయతీకి సంబంధం లేని వ్యక్తులకు ట్రాక్టర్లను మంజూరు చేస్తే కార్యదర్శికి నోటీసులు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ఆర్ నెంబర్లతో సహా తాడేపల్లిలోని ఎస్సీ కార్పొరేషన్ లేఖ ప్రకారం మేజర్, పంచాయతీలో పారిశుధ్య పనులు చేయు నిమిత్తం భట్టిప్రోలు పంచాయతీకి ట్రాక్టరు, ట్రాలీ మంజూరు చేయుటకు సంబంధిత పంచాయతీ తీర్మానాలతో గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ట్రాక్టర్లు మంజూరు కావటానికి రెండేళ్ల ముందే పంచాయతీ తీర్మానాల్లో అప్పటి సర్పంచి కంభం మరియమ్మకు ఎజెండా రాసే శక్తి లేదని తెలిపారు. దానిని అప్పటి 14వ వార్డు సభ్యులు సాయిబాబా ఎజెండాను రాసే విధంగా 2016లోనే తీర్మానం చేసుకున్నారని తెలిపారు. అదే సమయంలో పంచాయతీకి రెండు ట్రాక్టర్లు కొనుగోలు చేయాలని ఎజెండాలో నమోదు చేసి తీర్మానం చేసుకున్నప్పటికీ అప్పట్లో కొనుగోలు చేయకుండా 2018లో ప్రత్యేక అధికారి పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నుండి మంజూరైన ట్రాక్టర్లను పాలకవర్గ సభ్యులు కాని వారికి 2016లో చేసిన తీర్మానాన్ని ఎస్సీ కార్పొరేషన్ రుణానికి అందజేసి ట్రాక్టర్లు అప్పగించినట్లు పాలకవర్గ సభ్యులు వివరించారు. ఈ తీర్మానాన్ని అనుసరించి ఎస్సీ కార్పొరేషన్ ట్రాక్టర్లను మంజూరు చేసిందని తెలిపారు. దీనికిగాను 14వ వార్షిక సంఘం నిధుల నుండి చెల్లింపులు చేసే విధంగా అప్పట్లో పంచాయతీ తీర్మానించినట్లు చెప్పారు. దీని కారణంగానే ఎస్సీ కార్పొరేషన్ నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఈ నోటీసును అనుసరించి పాలకవర్గ సభ్యులు ఇటీవల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అప్పట్లో జరిగిన ట్రాక్టర్ల వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తీర్మానించగా సభ్యులకు తెలియకుండా కార్యదర్శి పంచాయతీలో ఎలాంటి చెల్లింపులు జరగలేదని ప్రకటించడాన్ని వారు తప్పు పట్టారు. పంచాయతీ కార్యదర్శి కొందరు నాయకులకు తలొగ్గి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయటం సరికాదన్నారు. అప్పట్లో 14వ ఆర్థిక సంఘం నిధులతోపాటు 50కి 50శాతం ఉపాధి హామీ పథకం నిధులు కూడా వినియోగించుకుని పంచాయతీ నుండి కొంత సొమ్మును కార్పొరేషన్‌కు ఖర్చుల రూపంలో చెల్లించినట్లు సమాచారం ఉందని తెలిపారు. దీనిని పూర్తి స్థాయిలో పరిశీలిస్తామని అన్నారు. పంచాయతీ కార్యాలయంపై నిర్మించిన సమావేశ మందిరానికి వినియోగించిన ఫర్నిచర్, కలప కొనుగోలులో అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని అన్నారు. తమ వద్ద ఉన్న ఆధారాలను త్వరలో బహిర్గతం చేస్తామన్నారు. అప్పటి గుంటూరు కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ప్రవేశపెట్టిన 23 అంశాల్లో 2వ అంశం ట్రాక్టర్ల కొనుగోలు అంశంగా తీర్మానించారని గుర్తు చేశారు. సమావేశంలో పంచాయితీ వారు ప్రతినిధులు సిరాజుద్దీన్, కుక్కల భూషణరావు, ఎంపిటిసి కౌతరపు పద్మావతి, డొక్కు నారాయణ, వైసిపి గ్రామ కన్వీనర్ కుందేటి రమేష్ పాల్గొన్నారు.



తీర్మానం కాపీ చూపుతున్న వార్డు మెంబర్ భర్త సిరాజుద్దీన్

ఔషధ మొక్కల ప్రాధాన్యతను వివరించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఐఈఈఆర్‌డి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఔషధ మొక్కల బోర్డు, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆర్థిక సౌజన్యంతో మండలంలోని కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల, సింగరకొండలోని గురుకుల పాఠశాల్లో ఎంఈఓ బి సుధాకరరావుచే ఔషధ మొక్కల ఉపయోగాలపై ముద్రించిన గోడ ప్రతిని శనివారం ఆవిష్కరించారు. ప్రతి విద్యార్థి ఔషధ మొక్కల ఉపయోగాలు తెలుసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. కేరళ, లక్నో, హైదరాబాద్ సిమ్ యాప్ ఔషధ మొక్కల పరిశోధన కేంద్రం నుండీ తెప్పించిన ప్రత్యేక ఔషధ గుణాలు కలిగిన మొక్కలను విద్యార్థుల చేత నాటించారు. ఐఈఆర్డి సేవా సంస్థ అధ్యక్షులు బి కిరణ్ చంద్ మాట్లాడుతూ ప్రజలందరినీ ఆరోగ్య వంతులుగా చేయడమే ఐఈఈఆర్‌డి లక్ష్యమని తెలిపారు. స్కూళ్లల్లో వేప, తులసి, అలోవెర, అశ్వగంధ, బ్రహ్మి, ఉసిరి, తమలపాకు, ఎర్రచందనం, ఇన్సూరెన్స్ ప్లాంట్, రణపాల, నల్ల పసుపు, పుదీనా, సన్న ఔషధ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఔషధ మొక్కల ఉపయోగాల గోడ పత్రికల ఆవిష్కరణ



ఎయిడ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్మూలించటలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ వ్యాధి సోకకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని, హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపించకూడదని ఎంపిపి అవిశాని జ్యోతి పేర్కొన్నారు. ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'మీకు తెలుసా' ఐఇసి, హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ హెచ్‌ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మండలి, మేదరమెట్ల హెల్ప్ టిఐ సమన్వయంతో ఎనిమిది వారాలపాటు వివిధ అంశాలతో కూడిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2030 కల్లా దేశంలో ఎయిడ్స్ నిర్మూలించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఎంపిడిఓ మాట్లాడుతూ దేవసేన కుమారి ప్రభుత్వ కార్యాలయాల్లో హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన కల్పిస్తు గోడపత్రికలు ప్రదర్శించాలని తెలిపారు. సూచనలు, సలహాలు కోసం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1097 ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తమ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓర్‌డబ్ల్యూ కృష్ణవేణి, దుర్గా, మల్లేశ్వరి, కరుణ, శ్రావణి పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డీ లేని రుణం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన విద్యా నిధి పథకం ద్వారా ఇంటర్ నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు రూ.25వేలు చొప్పున వడ్డీ లేని రుణాలు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వాసవి క్లబ్ ప్రతినిధులు ఆరుగురు విద్యార్థులకు రూ.1.50లక్షలను చెక్కుల రూపంలో అందించారు. సెనగపల్లి హరిణి, అద్దేపల్లి డిలేష్, కానికిచర్ల ధార్మిక, మానేపల్లి ఉజ్వల, బొమ్మిశెట్టి షాగుణ్య, తూనుగుంట్ల తనూజ, ఈ అరుణ చెక్కులను పొందారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్స్ నంబూరు నాగభూషణం, చెన్నా ఉమామహేశ్వరరావు, ఆర్‌సీలు కూరాళ్ల రవి కుమార్, శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా, బొలిశెట్టి శ్రీనివాసరావు, బూర్లె రాంప్రసాద్, చార్టెడ్ ప్రెసిడెంట్ తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్తా, మద్దుల మహా వెంకటేశ్వరరావు, అద్దేపల్లి శ్రీనివాసరావు, మెంటా సాంబశివరావు, బుర్లె సుబ్బారావు, కొత్త నాగ వెంకట రవితేజ, బూర్లే వెంకట చంద్రశేఖరరావు పాల్గొన్నారు.



రుణాలు పొందిన విద్యార్థులతో క్లబ్ సభ్యులు

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వ అనుమతి లేని రిచ్‌ల నుండి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు మేకా శ్రీనివాసరావు హెచ్చరించారు. తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జువ్వలపాలెం రిచ్ నుండి ట్రాక్టర్లు, టైరు బండ్లకు ఇసుక తరలించేందుకు అనుమతినిచ్చిందని తెలిపారు. అది కాకుండా మండలంలోని పెదలంక గ్రామ వద్ద కాకుల డొంక, ఓలేరు వంటి అనుమతి లేని రీచ్ నుండి ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈపాటికే అనుమతి లేని రీచల నుండి టైర్ బండ్లు, ట్రాక్టర్లు ఇసుక తరలిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. వీటి దృష్ట్యా వీఆర్ఓ, వీఆర్ఎ, మహిళా పోలీసు, పంచాయతీ కార్యదర్శిలను అప్రమత్తం చేశామన్నారు. అనుమతి లేని రిచ్‌లలో ఇసుక తరలిస్తే అందుకు వీఆర్ఓ, విఆర్ఎలను బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారుల నుండి ఉత్త ర్వులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన జువ్వ లపాలెం ఇసుక రీచ్ ఉండగా అనుమతిలేని కాకుల డొంక కు వెళ్లి ఇసుక తరలిస్తే అందుకు రెవిన్యూ సిబ్బంది బలి కాక తప్పదని హెచ్చరించారు. ఇసుక తరలింపు దారుల వలన సిబ్బంది బలి కావాలాని ప్రశ్నించారు. కాకుల డొంకకు ఉన్న దూరమే ఉంటుందని అన్నారు. అలాంటప్పుడు పంతం కోసం కాకుల డొంకకు వెళ్లాలని ప్రయత్నించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం శివయ్య, ఆర్ఐ శివరామకృష్ణ, విఆర్ఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు మేక శ్రీనివాసరావు



పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్న కొండ్రగంటి శివ

పరీక్ష మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం బధిరుల ఆశ్రమ పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా అందజేశారు. ఎన్ఆర్ఐ నాగుబడి సుబ్బారావు మంచి మనస్సుతో ఈ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొండ్రగంటి శివ పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని గడ్డిపాటి శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు కొల్లా రాజ, మల్లాది సురేష్, కొల్ల చౌదరి, కోట శ్రీనివాసరావు, కోట వీర ప్రసాద్, కొల్ల సుబ్బారావు, నార్నే చంద్రశేఖర్, బత్తుల సాంబశివరావు, పాటశాల హెచ్‌ఎం, సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణుడు, గోపిలక వేషధారణలో చిన్నారులు

ఆక్స్‌ఫర్డ్‌లో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఆక్స్‌ఫర్డ్ పాఠశాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురు శ్రీ కృష్ణ వేషధారణలో, బాలికలు గోపికల వేషధారణలో ఉత్సాహంగా ఉట్టి కొట్టి నృత్యాలు చేస్తూ అందరిని అలరింపజేశారు. తెలుగు ఉపాధ్యాయులు శ్రీకృష్ణుని అవతారం గురించి, అతని జన్మ స్థలం విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ లక్ష్మయ్య చౌదరి, ప్రిన్సిపల్ షాఫియా బేగం, సిహెచ్ మాధవి పాల్గొన్నారు.



వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్‌తో వైసిపి నేతలు

ప్రజాసమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యలపై కౌన్సిలర్లు, వైసిపి నాయకులు కలిసికట్టుగా పోరాటాలు చేయాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్లో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి మండల అధ్యక్షులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైసీపీ నేతలు అందరూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటానికి కృషి చేయాలని కోరారు. అనంతరం కౌన్సిలర్లు, ముఖ్య నేతలతో కొద్దిసేపు భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. తొలుత ఇన్చార్జి వెంకటేష్ బాబుకు చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఇతర నాయకులు పూల బుకే అందజేసిశారు. సమావేశంలో మునిసిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నత్తనడకన..

పాలన నత్తనడకన సాగుతోంది. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా వడివడిగా సాగడం లేదు. ఆర్థిక మందగమనంతో పాటు కొన్ని నిర్ణయాల్లోనూ తర్జనభర్జనలు పడుతున్నారు. నిస్తేజం కనిపిస్తోంది. ఏం జరుగుతుందోనన్న సందిగ్ధం కూడా ఉంది. ఇప్పటికీ మేనిఫెస్టోలోని పథకాలు అమలులోకి రాలేదు. ఏదేమైనా వేగం లేదు. కారణం రాష్ట్ర ప్రభుత్వం ఆచీతూచీ నిర్ణయాలు తీసుకుంటోంది. అన్నింటికన్నా జిల్లా అధికారుల బదిలీల విషయంలో అసాధారణ జాప్యం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారుల బదిలీలపైనా నాన్చుడి ధోరణి అవలంబిస్తోంది. కలెక్టర్, ఎస్పీ తర్వాత మండలాల్లో తహశీల్దార్లు, ఎంపిడిఒ, పోలీసుశాఖపరంగా బదిలీలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని కీలక శాఖల్లో బదిలీలు జరగలేదు. దీంతో ఎవరుంటారో ఎవరు బదిలీపై వెళతారో తెలియక అందరూ సందిగ్ధంగానే ఉన్నారు. ఫలితంగా పాలనలోనూ దాని ప్రభావం పడుతోంది. ఏ పనులు చేయాలన్నా అధికారులు మారాక చేద్దామనే చర్చ వినిపిస్తోంది. అటు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇదే ధోరణిలో ఉన్నారు. బదిలీలు జరిగాక చూద్దామని తమను కలిసిన నేతలకు, జనానికి చెప్పి పంపుతున్నారు. చిన్నచిన్న పనులు తప్ప కీలకమైన ఫైళ్లపై సంతకాలు చేయడం లేదు. ప్రస్తుతం గత ప్రభుత్వంలోని అధికారులే ఉన్నారు. వారిని ఇప్పుడున్న నేతలు గట్టిగా నమ్మడం లేదు. వారికి కీలకమైన పనులు చెప్పాలన్నా వెనుకాడుతున్నారు. ఇప్పటికైనా పాలనలో వేగం పెరగాలంటే బదిలీలు జరగాలంటున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఒక రోజు నిర్వహించిన గ్రామసభల్లో పలు రకాల సమస్యలు వచ్చాయి. ఉపాధి పనులు, రెవెన్యూ సమస్యలు, భూవివాదాలతో పాటు అన్ని రకాల సమస్యలు వచ్చాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామసభలకు హాజరయ్యారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నేతలు చెప్పారు. జిల్లాఅంతటా గ్రామసభలు జరిగాయి. అర్జీదారులు పెద్దఎత్తున హాజరయ్యారు. వచ్చిన సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కారాలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఖరీఫ్ సాగు కూడా నత్తనడకన సాగుతోంది. మరో వైపు వర్షాలు కూడా ఆశాజనకంగానే ఉన్నాయి. సాధారణ వర్షపాతం పడింది. ఇప్పటివరకూ 25 శాతం మించలేదు. వాతావరణం అనుకూలించకనా? మరేమైనా కారణాలున్నాయా? అంటే స్పష్టత లేదు. సాగు ముందుకు సాగడం లేదు. వర్షాభావం లేదు. ఇప్పటివరకూ అంటే జూన్ నుంచీ సాధారణ వర్షపాతమే పడింది. పంటల సాగు మాత్రం ముందుకు సాగడం లేదు.

జిల్లాకు ఎయిర్‌పోర్టు మళ్లీ ముందుకు వచ్చింది. గతంలో కొత్తపట్నం మండలంలో ఎయిర్‌పోర్టు కోసం వాన్‌పిక్ ప్రాజెక్టులో భాగంగా భూములు సేకరించారు. అప్పట్లో అధికారులు పరిశీలన చేసి వెళ్లారు. ఆ భూములు వాన్‌పిక్ వివాదంలోకి పోయారు. దీంతో ఎయిర్‌పోర్టు కూడా మరుగునపడింది. ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. కొత్తపట్నం మండలంలోనే మళ్లీ ఎయిర్‌పోర్టు పెట్టే యోచన ముందుకు వచ్చింది. సిఎం చంద్రబాబు సూచనతో కేంద్ర విమానయానశాఖ కూడా దృష్టి సారించింది. ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు జిల్లా అధికారులతో ఎయిర్‌పోర్టుకు భూములపై చర్చించారు. చాలారోజుల తర్వాత తెరపైకి వచ్చిన ఎయిర్‌పోర్టు ఈ సారైనా సాకారం అవుతుందని ఆశిద్దాం.

ఇక బదిలీల కోసం అధికారులు నేతల చుట్టూ తిరుగుతున్నారు. పోస్టింగుల కోసం సిఫార్సులు నడుస్తున్నాయి. ఇక్కడా ఎవరిదారి వారిదైంది. జిల్లా నేతల మధ్య సమన్వయం కూడా కనిపించడం లేదు. ఎమ్మెల్యేలు తమను ప్రసన్నం చేసుకున్న అధికారులను సిఫార్సు లేఖలు ఇస్తున్నారు. వారిని పెట్టాలని ఆయా శాఖల మంత్రులకు లేఖలు ఇస్తున్నారు. జిల్లాలో మంత్రి, ఎమ్మెల్యేలు సమన్వయంతో జిల్లా అధికారుల విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు కనిపించడం లేదు. జిల్లా అధికారులపై ఏకాభిప్రాయం లేదు. తలా ఒకరికి మద్దతు ఇస్తున్నారు. ఇష్టానుసారంగా సిఫార్సులు చేస్తున్నారు. నేతలు ఇలా ఉంటే పాలనపైనా ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమించండి

- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జివి కొండారెడ్డి పిలుపు
- ఐద్వా జిల్లా శిక్షణా తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళలపై జరుగుతున్న దాడులు, హింస, లైంగిక వేధింపులు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జివి కొండారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎల్‌బిజి భవనంలో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా శిక్షణా తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. తొలుత సంఘ జెండాను జిల్లా ఉపాధ్యక్షురాలు జి.ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన తరగతులకు యస్‌డి షర్మిల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జివి కొండారెడ్డి మాట్లాడుతూ నిత్యం మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులు, హింస, అత్యాచారాలు ఎదుర్కోవాలంటే మహిళలందరూ ఏకతాటిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రకటనలకు, ఉపన్యాసాలకు తప్ప పరిష్కారానికి మార్గాలు వెతకడం లేదని విమర్శించారు. డ్రగ్స్ మాఫియాను, మద్యం నియంత్రణ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్న కారణంగా ఈ దాడులు పెరుగుతున్నాయన్నారు. ఈ దాడుల ప్రభావం చదువుకుంటున్న విద్యార్థినులపై పడుతుందన్నారు. యావత్ మహిళా లోకం ఒకటై ప్రభుత్వాలను ప్రశ్నించాలని, అవసరమైతే ఐక్య ఉద్యమాలు చేయాలని సూచించారు. గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల చట్టాలు, హక్కులు కాపాడటంలో విఫలమయ్యాయని, ఘటనలు జరిగినప్పుడు స్పందించడం తప్ప జరగకుండా కఠినంగా వ్యవహరించడం లేదన్నారు. ఒక పక్క నిరుద్యోగం, మరొక వైపు డ్రగ్స్ మాఫియా అభివద్ధికి నిరోధకంగా తయారయ్యాయన్నారు. మహిళా సంఘంలో పనిచేస్తున్న కార్యకర్తలందరూ తరగతుల ద్వారా మహిళలను చైతన్యవంతం చేసే బాధ్యతను తీసుకోవాలన్నారు. తద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలమన్నారు. తరగతులలో జిల్లా నాయకులు యన్. మాలతి, ఎస్‌కె నాగూర్, యు. రాజ్యలక్ష్మి,కె. ప్రసన్న, జి.భానుమతి, ఎ.విశ్రాంత, కె.రాజేశ్వరి, కృపావతి, నాగేంద్రం, బి.పెద్ద గోవిందమ్మ పి.ప్రేమలత, ఎస్‌కె మదారమ్మ, ఐద్వా మహిళలు పాల్గొన్నారు.

వినూత్నంగా ప్రణాళికలు తయారుచేయండి

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సరికొత్త విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసేలా శాఖల వారీగా జిల్లా అధికారులు వినూత్నంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో అభివద్ధి పరంగా జిల్లా ఏ విధంగా ఉండాలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాల్సి ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈదిశగా ఇప్పటివరకు చేపట్టిన చర్యలను శాఖల వారీగా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా రెగ్యులర్‌గా ఉండే టార్గెట్లను సాధించడంపై దష్టి పెట్టడానికే పరిమితం కావద్దన్నారు. జిల్లాలో ఉన్న అవసరాలు, స్థానిక యువతలోని శక్తి సామర్థ్యాలు, మార్కెట్ అవసరాలు, కొత్త ధోరణులను గమనించి ఆదిశగా జిల్లా అభివద్ధి సాధించేలా దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా నుంచి పంపించే ప్రణాళికలు అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం విధానపరమైన కొత్త నిర్ణయాలు తీసుకునేలా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సిపిఒ డి.వెంకటేశ్వర్లు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించే కోర్సులు ఏర్పాటు చేయాలి

ఏకెయు విసిని కోరిన ఈసి మెంబర్ అనీలాకుమారి



మూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆనీలాకుమారి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే కొత్త కోర్సులను రానున్న విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కుడుముల ఆనీలా కుమారి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆమె ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. స్పందించిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి రానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులను కొత్తగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సుమోటోగా విచారించటాన్ని స్వాగతిస్తున్నాం..

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార కేసును సుప్రీం కోర్టు సుమోటోగా విచారణ చేసి కీలక ప్రశ్నలు లేవనెత్తడాన్ని స్వాగతిస్తున్నట్లు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి తెలిపారు. ఒంగోలు చైతన్య బాలికల కళాశాలలో శుక్రవారం సదస్సుకు నిర్వహించారు. సదస్సుకు ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బి. వీరాస్వామి అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం దారుణమని తెలిపారు. ఆ కళాశాల ప్రిన్సిపల్, పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై సాక్షాధారాలు నాశనం చేసి నిందితులను తప్పించడానికి చేసిన ప్రయత్నాన్ని దేశమంతా గమనించి నివ్వెరపోయిందన్నారు. .కేంద్ర ప్రభుత్వమే ఒలింపిక్స్ లో అర్హత కోల్పోయే విధంగా తన పలుకుబడిని ఉపయోగించిందని, దేశ ప్రజలు నమ్ముతున్నారన్నారు. అందుకు ప్రధాన కారణం రెజ్లర్‌పై లైంగిక వేధింపులు చేసిన బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోకుండా ఆయనను కాపాడేందుకు ప్రయత్నం చేయడమేనని తెలిపారు. హథ్రాస్, ఉన్నావ్, కతువా ఘటనలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సక్రమంగా లేవని, ఆ రాష్ట్రంలో పెద్ద ఎత్తున పసిపిల్లలు యువతులు దారుణమైన అత్యాచారాలకు గురవుతున్నా, ప్రభుత్వం నుంచి తక్షణ చర్యలు లేవన్నారు. కష్ణాజిల్లా తిరువూరు ఒక తల్లి తన కుమార్తెకు రక్షణ కల్పించమని పోలీసులను కోరిన స్పందించలేదని ఆ పోలీసు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరులో 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే స్పందించలేదని, పోలీసు శాఖ మాటలు కాక చేతల్లో మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. తమ సొంత లాభాల కోసం ప్రభుత్వమే మంచి మద్యం పేరిట విచ్చలవిడిగా అమ్మడాన్ని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్, సెక్సువల్ వీడియోస్ సంపూర్ణంగా అరికట్టాలని కోరారు. మహిళలకు సంబంధించిన ఏ కేసునైనా ఫాస్ట్ ట్రాక్ లో విచారించడం ద్వారా త్వరితగతిన సరైన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సులో నగర నాయకులు రాజేశ్వరి, విజయ్, విద్యార్థినులు పాల్గొన్నారు.